



# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption


## తెలంగాణ జిల్లాలు



సోమవారం 08-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం మధు

- సొంత నిధులతో ముందుకొచ్చిన నీలం మధు ముదిరాజ్
- భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి శ్రీకారం
- సొంత నిధులతో సేవా కార్యక్రమం చేపట్టిన నీలం మధు
- పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, అర్చనలు
- వేలాది మంది భక్తులకు ఉపశమనం కలిగేలా చర్యలు
- ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా ముందడుగు
- ఆలయ కమిటీ సభ్యుల ఘన సన్మానం
- త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని హామీ
- ఆధ్యాత్మిక సేవలోనూ ముందుంటానన్న నీలం మధు
- భక్తుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- ఇస్నాపూర్ పెద్దమ్మ ఆలయానికి మెరుగైన వసతులు



8లో



## విద్యుత్ డిమాండ్ పెరిగినా

# రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు

- పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం
- 2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యం
- ప్రత్యేక రైతు డిస్కం ద్వారా రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగింపు
- రాష్ట్రంలో 85 గ్రామాలను సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తాం... గిరిజనుల భూములకు సోలార్ పంప్ సెట్ ఏర్పాటు
- ఖమ్మం పాకబండలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**

పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక వసతులను నిరంతరం విస్తరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ వద్ద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రంలోని కంట్రోల్ రూమ్, ఆధునిక పరికరాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రికి

మిగతా 2లో

# పటాన్‌చెరులా పట్టపగలే వ్యభిచారం...!

- రెడ్‌లైట్ ఏరియాలను తలపిస్తున్న పటాన్‌చెరు ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్లు
- కిష్టారెడ్డిపేట్ నుంచి కర్దనూర్ వరకు అనుమానాస్పద కదలికలు
- ఔటర్ రింగు సర్వీస్ రోడ్లు రెడ్‌లైట్ ఏరియాలను తలపిస్తున్నాయా?
- పట్టపగలే గుంపులుగా సంచరిస్తున్న మహిళలు
- బైకర్లు, ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లే ప్రధాన లక్ష్యం
- ఉద్యోగాలకు వెళ్తున్నట్లుగా లంచ్‌బాక్స్‌లతో రాకపోకలు
- వ్యభిచార వలయంలో చిక్కుకుంటున్న యువతపై ఆందోళన
- సులభ సంపాదన కోసం జీవితాలను పణంగా పెడుతున్న మహిళలు
- హెచ్‌ఐవీ సహా లైంగిక వ్యాధుల వ్యాప్తి ప్రమాదం
- పజారోగ్యానికి ముప్పుగా మారుతున్న అక్రమ కార్యకలాపాలు
- పోచారం నాలా వద్ద రాత్రివేళల్లో మరింత తీవ్రత
- కుటుంబాలతో ప్రయాణించే వారికి అసౌకర్యం
- మహిళా సంక్షేమ, ఆరోగ్య శాఖల జోక్యం అవసరం
- అక్రమ కార్యకలాపాల వెనుక ముఠాలపై చర్యలు తీసుకోవాలి
- ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు
- తరచూ తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లకు ప్రజల డిమాండ్
- చట్ట అమలుతో పాటు పునరావాస చర్యలు అవసరం
- యువత భవిష్యత్తును కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- సమాజాన్ని కలవరపెడుతున్న పరిస్థితులపై అధికారుల స్పందన ఎప్పుడు..?



5లో

# విద్యుత్ డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా కోతలు లేవు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు సాంకేతిక వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. 2023లో రాష్ట్ర పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,548 మెగావాట్లకు పెరిగిందన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని 85 గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోనకల్ మండలంలో సోలార్ ఆధారిత విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల భూముల సాగుదారులకు ఇందిరా గిరి జల వికాస పథకం క్రింద సుమారు 6 లక్షల ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 3,500 మెగావాట్ల మేర డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించలేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే వెంటనే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం ప్రతి నెల 1150 కోట్ల భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక రైతు డిస్కం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై




జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా లూజ్ వైర్లను వెంటనే బిగించే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాలు, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగరంలో మరో ఐదు విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూముల కేటాయింపును వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జేపీ కాలనీలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పర్యటన

**పాల్గొన్న బిఆరెస్ యువనేత మాద్రి పృథ్వీరాజ్**

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07: పటాన్‌చెరు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యటన కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృషి డిఫెన్స్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై స్థానికులతో చర్చించారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర్ర భిక్షపతి, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# సేవా కార్యక్రమాలతో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య 60వ జన్మదిన వేడుకలు ఆదివారం పలు చోట్ల ఘనంగా జరిగాయి. వివిధ జిల్లాలలో ఫెడరేషన్ నాయకులు కేక్ కట్ చేసి, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పేదలు, అనాథలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. జర్నలిస్టు ఉద్యమ నేత మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని శాంతినికేతన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న మానసిక వికలాంగుల సంస్థలో ఆయన స్వయంగా వెళ్ళి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వహకులు బాలేశ్వర్, జర్నలిస్టులు యర్రమిల్లి రామారావు, అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, ఏవీఎన్ టీవీ కార్యాలయంలో సిబ్బంది సోమయ్య చే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ కుమార్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం కోశాధికారి నంబి ప్రసాద్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు వైజీఎస్ రామారావు తదితరులు మామిడి సోమయ్య కు శాలువా కప్పి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడబ్ల్యూజేఎఫ్ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లిబర్టీలోని కార్యాలయంలో మామిడి సోమయ్య జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న సోమయ్యతో కేట్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ రవి కుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్,ఎస్ 9 రవికుమార్, సంతోష్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సోమయ్య కు శాలువాలు, బొకేలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కృషి డిఫెన్స్ కాలనీ లో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మాజీ ప్రజా ప్రతినిధులు, బల్దియా అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో వర్షపు నీరు బయటకి వెళ్లకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. అతి త్వరలో వర్షపు నీరు తరలించేందుకు ప్రత్యేక డ్రైన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం డిఈ కృష్ణవేణికి ఆదేశించారు. హైమాస్ట్ లైట్లు, బిటి రెన్యువల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోరిక మేరకు హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల ప్రార్థన మందిరాల నిర్మాణం కోసం వివాదాలు లేకుండా కాలనీలోనే స్థలాలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కాలనీలో గల ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.



## యువత స్వయం ఉపాధితో రాణించాలి

**డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పొందుతూ వ్యాపార రంగంలో రాణించాలని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై కడ్తాల్ పట్టణానికి చెందిన యువకులు సురేష్ , మూడ రవి కొత్తగా ఏర్పాటుచేసిన టిఫిన్ సెంటర్ మరియు టీ స్టాల్, ఫాస్ట్ ఫుడ్ లను వేరువేరుగా సర్పంచ్ రాయకంటి బిక్షపతి మార్కెట్ కమిటీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరసింహ, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు దారిలో ప్రయాణించకుండా కొత్త కొత్త నైపుణ్యాలు నేర్చుకొని ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పరమేష్,జహంగీర్ బాబా, భాను కిరణ్ ,మంకీ మహేష్, ముత్తి కృష్ణ , రమేష్, మంగళపల్లి నరసింహ, లాయక్ అలీ, కొప్పు కృష్ణ గురి గల రాంచంద్రయ్య, శ్యామ వెంకటేష్ ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజేంద్ర గౌడ్ ఇమ్రాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## డబల్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు(ఎం).జూన్7/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో డబుల్ రోడ్డు ఒక కోటి 70 లక్షల నిధులతో పాటు అదనంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి శ్రీరామలింగేశ్వరాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు ఫీట్ల వెడల్పుతో మొత్తం రోడ్డు వెడల్పు 18 ఫీట్లుగా ఉండేటట్లుగా నూతన సిసి రోడ్డును ఎలాంటి డివైడర్ లేకుండా నిర్మించే రోడ్డు కోసం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సుమారు 80 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడంతో ఈ పనులను స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.రోడ్డు నిర్మాణం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యాస లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడే నగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, జన్నాయికోడె యుగంధర్,పురుషోత్తం, పాశం వెంకట్ రెడ్డి ,హుస్సేన్ ,రంగ పరశురాములు, భరత్ ,ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ధైర్యంగా వెళ్లి కంటి ఆపరేషన్లు చేయించుకోండి

**మహిళలు వృద్ధులకు ఆత్మీయ భరోసా**

**ఉచిత కంటి వైద్య శిబిర ప్రారంభోత్సవంలో కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మర్రిగూడ మండల ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రెండవసారి ఏర్పాటు చేసిన 14వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, సుశీలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. వైద్య శిబిరానికి కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన, ప్రతి ఒక్క మహిళలను వృద్ధులను ఆత్మీయంగా పలకరించి, వ్యక్తిగత బాగోగులు కుటుంబ బాగోగులు అడిగి ఆమె తెలుసుకున్నారు.. కంటి చికిత్సకు ఎంపికైన వారికి భయపడకుండా, చికిత్స చేయించుకోవాలని ధైర్యం చెప్పారు. కంటి ఆపరేషన్ చేయించుకుంటే ప్రతి ఒక్కరికి చూపు బాగా కనిపిస్తుందని, ఆపరేషన్ అవసరం లేని వారికి పరీక్షలు చేసి కళ్ళజోళ్ళు కూడా ఇస్తామన్నారు. ఆపరేషన్లకు వెళ్లేవారు టెన్షన్ పడకుండా, భయపడకుండా ఉంటేనే ఆపరేషన్ సక్సెస్ అవుతుందని అన్నారు. సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే 9766 మందికి కంటి పరీక్షలు చేయించి, 2198 మందికి ఆపరేషన్లు పూర్తి చేయించామని, 4227 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని గుర్తు చేశారు. వేల మందికి ఆపరేషన్ చేయించామని ముందు ముందు ఇంకా చేయిస్తామని, ఆపరేషన్లకు ఎంపికైన వారు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కల్పించి, స్వయంగా భోజనం వడ్డించారు లక్ష్మి రాజ్ గోపాల్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు...

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్**



**చౌటుప్పల్,జూన్ 07, క్రైమ్ మిర్రర్:** రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు.భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద భవన కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె లో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నమోదైన కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. ప్రమాద బీమా, విద్యా సహాయం, ప్రసూతి ప్రయోజనాలు, ప్రతి భవన నిర్మాణ కార్మికులకు 55 సంవత్సరాలు నిండిన వారికి ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు సదుపాయం కల్పించాలని కోరారు. వివాహ కానుకలు వంటి సంక్షేమ పథకాల నిధులను ఆలస్యం చేయకుండా అందజేయాలని అన్నారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి భద్రత కల్పించడంతో పాటు, కనీస వేతనాలను పెంచి అమలు చేయాలని, కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి కోరారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరుగుదల కారణంగా కార్మికుల జీవనం మరింత భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా, గుణముని రాములు, కలకుంట్ల శివ, నెల్లికంటి నరసింహ, సీమ కండ్ల శ్రీరాములు, మాందారి మార్క్, జాజుల బిక్షపతి, గజ్జల రాజు, ఉబ్బు యాదయ్య, సుక్క యాదయ్య, సువర్ణ, దుర్గం గాలయ్య, ఉదరి రామచంద్రం, పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ అనుబంధమైన నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా కుంభం ఇంద్రసేనారెడ్డిని నియమిస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి శనివారం రాత్రి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీతో పాటు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కుంభం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ,జిల్లా నాయకత్వానికి,వివిధ హోదాలలో ఉన్న సంఘం బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ హాలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదరి యాదగిరి, ఏరెడ్ల చంద్రశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. సంఘం బలోతమే లక్ష్యంగా, అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక అయిన కుంభం ఇంద్రసేనారెడ్డికి మండల, జిల్లా వ్యాప్తంగా పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఏడాది దాటిన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ఏమాయే?

బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె చంద్రశేఖర్




**ఆత్మకూరు(ఎం),జూన్7/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి మెడికల్ కాలేజ్ శంకుస్థాపనలు చేసిన నిధులు లేక పాయె..!కాంగ్రెస్ పాలన ముగిసే నాటికైనా పనులు పూర్తయ్యేనా అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లాపురం వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో గత ఏడాది జూన్ 6 న తుర్కపల్లి మండలం తిరుమలపురంలో 1500 వందల కోట్లతో అభివృద్ధి అంటూ కోలాహలంగా గొప్పగా జబ్బలు చర్చుకొని గ్రామాలలో వాల్ పోస్టర్లతో నియోజకవర్గంలో శంకుస్థాపన పోస్టర్లను వేసి అందులో ఏ ఒక్క పని కూడా ముందుకు కొనసాగడంలేదాయే. అలాగే మల్లాపురంలో బీర్ల ఐలయ్య మెడికల్ కాలేజీ స్థలాన్ని పరిశీలించి మల్లాపురం అభివృద్ధి చెందుతుందని కక్షతో అమ్మమ్మ ఊరు అని దత్తత గ్రామం అని ఎన్నికలలో దొంగ హామీలు ఇచ్చి మల్లాపురం గ్రామాన్ని అభివృద్ధి అంశాలను ఏ ఒక్కటి పూర్తి చేయకుండా గ్రామాన్ని అభివృద్ధికాకుండా అడ్డుకుంటూ.. అలాగే సాయమ్మ కుంట ,మల్లప్పకుంట కాలువల ద్వారా నీళ్లు ఇచ్చి అక్కడి రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ అన్నదాతలను ఇబ్బందులకు గురిచేస్తూ రైతాంగానికి రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా, రైతు భరోసా పథకం ఎగ్గొట్టి రైతులను మోసం చేస్తుంది ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ప్రశ్నించారు..!

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టీఆర్పీ) ఆత్మకూరు (ఎం)మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి బుచ్చయ్యకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ అంకితభావం, నిబద్ధతతో పనిచేసి పార్టీ రాజ్యాధికార భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. పార్టీని బలోపేతం చేసి సంస్థాగత నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఎలిమినేటి బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ షాపుల ద్వారా 14 రకాలవస్తువులను పంపిణీ చేయాలి

బట్టుపల్లి అనురాధ

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రేషన్ షాపుల ద్వారా 14 రకాలవస్తువులను పంపిణీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు.ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయ ఏరియాలో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఒకవైపు పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ ధరలతో పాటు కూరగాయలు పప్పు ధాన్యాలు వంటనూనె లాంటి అనేక నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలను ముఖ్యంగా మహిళలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు ప్రభుత్వం వెంటనే ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తూ రేషన్ షాపుల ద్వారా కేవలం బియ్యం మాత్రమే కాకుండా 14 రకాల నిత్య జీవితానికి అవసరమైన ఇతర నిత్యవసర వస్తువులను కూడా రేషన్ ద్వారా అందిస్తే సామాన్యుల ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని వెంటనే ప్రభుత్వం 14 రకాల వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని పేదలపై పెరిగిన ధరల భారాన్ని తగ్గించాలని నిత్యం పెరుగుతున్న ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రతకడమే కష్టంగా మారిన తరుణంలో ప్రభుత్వం కేవలం బియ్యం ఇచ్చి చేతులు దులుపుకోకుండా, గతంలో లాగే నిత్యవసర వస్తువులన్నింటినీ రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేషన్,కార్డుదారులందరికీ ఉచితంగా లేదా రాయితీ ధరలపై అందించాలని,అర్హులైన పేదలందరికీ తక్షణమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సరుకులను,సరైన కొలతలతో పంపిణీ చేయాలని సామాన్యుడి సంక్షేమమే ధ్యేయంగా రేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన 2500 రూపాయలు హామీని వెంటనే నెరవేర్చాలన్నారు ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మాత్రం మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయల హామీని విస్మరిస్తుందని వెంటనే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి ప్రభుత్వం ఇస్తానన్న 12 వేల రూపాయల హామీని ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు ఇప్పటికైనా వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి శీలం ఇందిర,సహాయ కార్యదర్శి కూర మంగమ్మ,పట్టణ నాయకులు వేముల లలిత,సిర్పంగి స్వప్న,శోభ,పద్మ,బేబీ,స్వప్న, పద్మ,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలను విద్యార్థులు యువత అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలి

ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి

ప్రతి మాదిగ యువత ఉద్యోగాలు సాధించాలి

ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ




**ఆత్మకూరు(ఎం),జూన్7/క్రైమ్ మిర్రర్:** ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గోట్ టు విలేజ్ 40 రోజుల కార్యాచరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలం చీకటి మామిడి గ్రామంలో గ్రామ పంచాయతీ ముఖ్యుల సమావేశం ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువుల్లో రాణించి గొప్ప శిఖరాలు అధిరోహించాలని ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ 31యేండ్లు అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని వర్గీకరణ ఫలాలు విద్యార్థులు,యువత అందిపుచ్చుకోని జీవతంలో ఉన్నంతంగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం జంగయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మందాల రామస్వామి మాదిగ, మండల నాయకులు బొర్రా నర్సింహ్మ మాదిగ,కాసుల స్వామి మాదిగ, గ్యార నవీన్ మాదిగ, కట్ట నర్సింహ్మ మాదిగ, మర్యాల దినేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ వర్ధంతిలో చిన్నారులకు ఘన నివాళులు

పిల్లల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన గ్రామస్తులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవ్‌పూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి గారి పిల్లలు గత సంవత్సరం 07 జూన్ 2025 శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. వారి జ్ఞాపకార్థం ఆదివారం (07 జూన్ 2026) గ్రామంలో ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపన్న ముఖ్య అతిథులుగా పాల్గొని నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్న వయస్సులోనే పిల్లలను కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధువులు, స్నేహితులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పట్టి వెంకటస్వామి కుటుంబ సభ్యులు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. వారి పిల్లల జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని, కార్యక్రమానికి హాజరై తమకు ధైర్యం చెప్పిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పటాన్‌చెరు లో పట్టపగలే వ్యభిచారం..!



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ల వెంట వ్యభిచార కార్యకలాపాలు పెరుగుతున్నాయంటూ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడ, రామేశ్వరం బండ, పటాన్‌చెరు, ఇంద్రేశం, పోచారం, ముత్తంగి, కర్దనూర్ వంటి ప్రాంతాలకు సమీపంగా ఉన్న ఔటర్ రింగు రోడ్డు సర్వీస్ రోడ్లపై పగటి వేళల్లోనే అనుమానాస్పద రాకపోకలు కనిపిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. దీంతో ఈ ప్రాంతాలు క్రమంగా రెడ్‌లైట్ ఏరియాలను తలపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, కొందరు మహిళలు గుంపులుగా చేరి రహదారుల వెంట సంచరిస్తూ వాహనదారులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా బైకర్లు, ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం సాగుతోందని ఆరోపిస్తున్నారు. మహిళలు ఉద్యోగానికి వెళ్లినట్టు లంచ్ బాక్స్ లు కట్టుకొని వచ్చి మరి ఉదయం నుండి రాత్రి వరకు వ్యభిచారం చేస్తున్నట్టు సమాచారం. దీంతో కుటుంబాలతో ప్రయాణించే వారు అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొంటున్నారు. మరోవైపు 18 నుండి 30 ఏండ్ల యువత కూడా ఈ వలయంలో చిక్కుకుంటోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో కొందరు మహిళలు ఈ దారిని ఎంచుకుంటున్నారని, ఇది వారి భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇంకా వ్యభిచారం రొంపిలో దిగిన యువతను కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు పునరావాస చర్యలు కూడా చేపట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలు ప్రజారోగ్యానికి కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. హెచ్ఐవీతో పాటు ఇతర లైంగిక సంక్రమణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య శాఖ, మహిళా సంక్షేమ శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పోచారం నాలా పరిసర ప్రాంతాల్లో రాత్రివేళల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. చీకటి పడిన తర్వాత అనుమానాస్పద వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయని, దీంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ల వెంట ప్రత్యేక పోలీసు నిఘా ఏర్పాటు చేయాలని, తరచూ తనిఖీలు నిర్వహించాలని, అక్రమ కార్యకలాపాల వెనుక ఉన్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమాజాన్ని కలవరపెడుతున్న ఈ పరిస్థితులపై అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. వ్యభిచారం కేవలం చట్టపరమైన సమస్య మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత అంశాలతో ముడిపడి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చట్ట అమలుతో పాటు పునరావాసం, ఉపాధి అవకాశాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పటాన్‌చెరు పరిసర ప్రాంతాల్లో నెలకొన్న ఈ పరిస్థితులపై అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన రేపాక మానస చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారని విషయం తెలిసిన వెంటనే వారి యొక్క కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిసహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా సూర్కంటి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులుగా మందోళ్ల గూడెం గ్రామ ఉప సర్పంచ్ సూర్కంటి శ్రీధర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగానిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు చోట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన సూర్కంటి శ్రీధర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్కంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచ్‌లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్య అతిథి చోట్ల కార్తీక్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల సంక్షేమం కోసం ఫోరం బలోపేతానికి శ్రీధర్ రెడ్డి నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంపట్ల పలువురు ప్రజాప్రతినిధులు, ఉపసర్పంచ్‌లు, నాయకులుసూర్కంటి శ్రీధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీధర్ రెడ్డి ఎన్నిక ఉప సర్పంచ్‌ల ఐక్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన మజ్జిగ నరేష్

**ఆత్మకూరు(ఎం),జూన్7/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ కురుమ మాట్లాడుతూ ఆదివారం రోజు జరిగిన ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మజ్జిగ నరేష్ కురుమ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఎన్నికకు సహకరించి, నాపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ కి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం స్వప్నకి,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మామిడి కవిత శ్రీకాంత్ కి,రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్స కుమార్ కి,అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ పేరుపేరునా నాహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే నాపై ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కులు, సమస్యల పరిష్కారం మరియు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని మజ్జిగ నరేష్ కురుమ అన్నారు.



# ప్రశ్నిస్తే వార్తలు రాస్తే కేసులా?

- మీడియా, ప్రజా సంఘాలపై అక్రమ నేరారోపణలపై ఏఐవైఎఫ్ ఆగ్రహం
- డీఎస్పీకి ఫిర్యాదు చేసిన జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం నేరమా, అన్నదే ఇప్పుడు మర్రిగూడలో చర్చనీయాంశంగా మారింది. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా వార్త ప్రచురించిన విలేఖరి, బాధితులు విడుదల చేసిన వీడియోలను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన, ఏఐవైఎఫ్ నాయకుడిపై అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, దేవరకొండ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. క్రైమ్ నంబర్ 90/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 353(1), 353(2), 3(5) ప్రకారం, కేసులు నమోదు చేయడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య విలువలపై దాడిగా వర్ణించారు.

**పేరు లేకుండా వార్త రాసినందుకే కేసా?**

ఈ సందర్భంగా బూడిద సురేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులపై బాధితులు చేసిన ఆరోపణల మేరకు, పేర్లు ప్రస్తావించకుండా మర్రిగూడ పత్రిక ప్రతినిధి వార్త ప్రచురించారు. దీనికే విలేఖరిపై కేసు నమోదు చేయడం అర్థరహిమన్నారు. ఇదే విషయాన్ని బాధితులు స్వయంగా వీడియోలుగా విడుదల చెయ్యడం, అందువల్ల ప్రచురితమైన వార్తలు, బాధితుల వీడియోలను సామాజిక మాధ్యమాల్లో ఫార్వర్డ్ చేసినందుకు, ఏఐవైఎఫ్ మర్రిగూడ మండల కార్యదర్శిపై కూడా కేసు పెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.

**భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా



బాధ్యతని, బాధితుల వాదనలను వార్తగా ప్రచురించడం నేరం కాదని సురేష్ స్పష్టం చేశారు. ఒక వార్తను రాయడం, బాధితులు విడుదల చేసిన వీడియోలను ఫార్వర్డ్ చేసినందుకు, కేసులు నమోదు చేయడం భావ ప్రకటనా స్వేచ్ఛపై స్పష్టమైన దాడియన్నారు. ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు జరుగుతున్న కుట్ర ఇదని ఆయన ఆరోపించారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి**

విలేఖరులు, ప్రజా సంఘాల నాయకులను లక్ష్యంగా చేసుకుని, తప్పుడు ఫిర్యాదులు ఇచ్చి అక్రమ నేరారోపణలు చేస్తున్న, వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని బూడిద సురేష్ కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును హరించే ప్రయత్నాలను, సహించబోమని ఆయన హెచ్చరించారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో సీపీఐ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, ఏఐవైఎఫ్ మర్రిగూడ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, మైలారపు గిరి తదితర ఏఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో భారీగా నిషేధిత అంబర్ గుట్కా స్వాధీనం

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఉపేక్ష లేదన్న పోలీసులు
- నిషేధిత గుట్కా విక్రయాలపై జిల్లాలో ప్రత్యేక నిఘా

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీలలో భారీ మొత్తంలో నిషేధిత అంబర్ (అనార్ బ్రాండ్) గుట్కా ప్యాకెట్లు స్వాధీనం అయ్యాయి. పోలీసులు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు భూపాలపల్లి మండలం ఖాసింపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్ (36) వద్ద తనిఖీలు నిర్వహించగా, అక్రమంగా నిల్వ ఉంచిన అంబర్ గుట్కా ప్యాకెట్లు బయటపడ్డాయి. మొత్తం ఆరు సంచుల్లో ఒక్కో సంచిలో 200 ప్యాకెట్ల చొప్పున మొత్తం 1,200 గుట్కా ప్యాకెట్లు లభించాయి. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల విలువ సుమారు రూ.1,92,000గా అధికారులు అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అభిప్రాయం తీసుకున్న అనంతరం, నిందితుడిని మరియు స్వాధీనం చేసుకున్న సరుకును తదుపరి చట్టపరమైన చర్యల కోసం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచడం, రవాణా చేయడం,



విక్రయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ఇటువంటి ఉత్పత్తుల అక్రమ వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నిషేధిత గుట్కా, ఖైనీ, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అలరించిన శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీ భాస్కర డాన్స్ అకాడమీ గురువులు కుమారి డి. సాత్విక డాక్టర్ కళాకృష్ణ మరియు కళారత్న శ్రీ ఉమా మహేశ్వర్ పాత్రుడు ఆధ్వర్యం లో కళాప్రపూర్ణ కీర్తిశేషులు డాక్టర్ నటరాజ రామకృష్ణ కి వర్ధంతి సందర్భంగా ఆంధ్రనాట్యం మరియు పేరిణి నృత్య నీరాజనం అర్పించారు. కుంభ హారతి, వినాయక కౌతం, కృష్ణయ్య జన్మించే , శివ కైవారం, నవజనార్ధన పారిజాతం, త్రిపురసంహార శబ్దం, సంధ్య సమయం మొదలైన అంశాలను దాదాపుగా ఎనభై మంది కళాకారులూ పాల్గొని నృత్యార్పణం చేసారు.





## గోట్ టు విలేజ్ 40 రోజుల ఎమ్మార్పీఎస్ కార్యాచరణలో భాగంగా అవగాహన

- ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువులు చదవాలి
- ప్రతి మాదిగ యువత ఉద్యోగాలు సాధించాలి
- నల్ల చంద్ర స్వామి మాదిగ
- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు

ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గోట్ టు విలేజ్ 40 రోజుల కార్యాచరణలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా,, బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ప్రతి మాదిగ విద్యార్థి ఉన్నత చదువుల్లో రాణించి గొప్ప శిఖరాలు అధిరోహించాలని ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ 31 యేండ్లు అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందని వర్గీకరణ ఫలాలు విద్యార్థులు,యువత అందిపుచ్చుకోని జీవితంలో ఉన్నంతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావు మాదిగ,ఎమ్మార్పియస్ పట్టణ అధ్యక్షులు పుల్లూరు రవి మాదిగ,మండల నాయకులు గ్యార భిక్షపతి మాదిగ,గ్యార సోమయ్య మాదిగ,గ్యార సూర్యం మాదిగ,గ్యార సాయిలు మాదిగ,గ్యార సురేష్ మాదిగ, గ్యార బాబు మాదిగ,గ్యార యుగేందర్ మాదిగ,గ్యార అశోక్ మాదిగ,గ్యార వంశీ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్ ఆవిష్కరించిన గణేష్ ముదిరాజ్....

**మూవీ ఘనవిజయం సాధించాలని ఆకాంక్ష...**

**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఫ్రెండ్ నాట్ ఎండ్ మూవీ షార్ట్ మూవీ పోస్టర్‌ను ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ చిత్రంలో అంజి హీరోగా, స్మార్ట్ సుప్రియ హీరోయిన్‌గా నటించగా, అరుణ్ చిరుమణి కథా రచయిత మరియు దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ, చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో వై. నితిన్, శంకర్, సాయి నరసింహ, నీలకంఠ, చిన్న నాని, నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం

**క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, హాకీ స్టిక్స్ పంపిణీ**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువజన మరియు క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత మార్చి 24న ప్రారంభమైన ఉచిత వేసవి హాకీ శిక్షణా శిబిరం చిట్యాల మండలం స్థానిక ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ బిక్షం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ శిబిరంలో శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు ఉచితంగా స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ మన జాతీయ క్రీడ అయిన హాకీకి సంబంధించిన శిక్షణా శిబిరాన్ని ఉరువడ్ల గ్రామంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు హాకీలో అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం గర్వకారణమన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, విద్యార్థుల్లో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు పోటీతత్వాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ వేసవి శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ భానుశ్రీ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక జిల్లా అధ్యక్షుడు పల్లపు బుధుడు, మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొలగోని నరసింహాల హాకీ స్టిక్స్‌ను పంపిణీ చేశారు. అలాగే మద్ది ప్రవీణ్ కుమార్ రెడ్డి క్రీడాకారులకు సాక్స్‌లను స్పాన్సర్ చేయగా, ఎస్ఎంఎస్ ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ ముగింపు వేడుకల్లో ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, అగ్రికల్చర్ ఏఈఓ మందుగుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము, మర్రి కల్పన, మర్రి సంధ్య తో పాటు సీనియర్ క్రీడాకారులు జనగాం స్వామి, గంగాపురం వెంకన్న, జలపాల రాము, రెండో వార్డు మెంబర్ స్వాతి శ్రీనివాస్, ఈర్ల గోపాల్, పట్లా జనార్ధన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్వతోముఖాభివృద్ధికి నిరంతర పోరాటమే నా లక్ష్యం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ నాదర్‌గుల్ 57వ డివిజన్ శేషాద్రి కాలనీలో 87 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కాలనీని దశలవారీగా అభివృద్ధి చేసి, ప్రజలకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్నామని, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పలు హామీల అమలులో విఫలమైందని విమర్శించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను రాజకీయాలకు అతీతంగా చూడాలని, ప్రజల సంక్షేమం మరియు ప్రాంత అభివృద్ధే అందరి లక్ష్యంగా ఉండాలని ఆమె హితవు పలికారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సీసీ రోడ్డు పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీల్లో ముంపు సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థలను పటిష్టపరచాలని, చెత్తాచెదారం మరియు పూడికను తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, రామిడి రామ్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి, సరిత, సరితా రెడ్డి తదితరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన సాధించాలి: సింధు ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07:** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ కాలనీ సొసైటీ కార్యాలయం సమీపంలో డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమృద్ధి డిజిటల్ మార్కెటింగ్ కార్యక్రమానికి భారతి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు స్వయంగా తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ఆమె పరిశీలించి వారి ప్రతిభ, కృషిని అభినందించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు డిజిటల్ మార్కెటింగ్ వేదికలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఉపాధి పథకాలపై అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. మహిళా సాధికారత సాధనలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మహిళా సంఘం అధ్యక్షురాలు సమీరా, కార్యదర్శి కాత్యాయనీ, సభ్యులు సుష్మిత, అనూష, వై.వి. అనూష, ఈశ్వరాంబ మహిళా సొసైటీ కార్యదర్శి సత్యవతి, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువు పురుగు మందులు నియంత్రించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం నాడు రైతు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, పత్తి పంటకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు నాణ్యమైన వాటిని రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దళారుల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మెట్టు నర్సింహా, మెట్టు పరమేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు మెట్టు బలరాం, జక్కిలి సతీష్, మేడి ముత్తయ్య, సంతోష్, బద్దుల యాదయ్య, మేడి శైలజ, మేడి మారెమ్మ, మెట్టు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల తిరుకల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్‌లో నిర్వహించిన శ్రీ భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేసిన ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సత్సంబంధాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. తిరుకల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, మాజీ వార్డు సభ్యుడు రాజేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, చిన్న, అప్పల భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## బీసీలకు ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దాం..

- బేరి రామచంద్ర యాదవ్...
- ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి.. బీసీ ఐక్యవేదిక డిమాండ్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** బీ.సీ.కులాల బీ.సీ.సంఘాల తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యాలయం శేరిలింగంపల్లి నేతాజీ నగర్ గుల్మోహర్ పార్క్ లో రాష్ట్ర అధ్యక్షులు బేరి రామ్ చంద్రయాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యవర్గంలో ఇంకొంతమంది ముఖ్యులను చేర్చుకొని ఐక్య వేదిక బలోపేతంగా తయారుచేసి రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక న్యాయం కొరకు పోరాటాలు చేసి బీసీలకు ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్ని రంగాల్లో న్యాయం కోసం బీసీలు ఏకమై అధికారం సాధిద్దామని బేరి రామ్ చంద్రయాదవ్ పిలుపునిచ్చారు. ఆశయం, పేద్దలు, యువత అనేక మంది ప్రసంగిస్తూ న్యాయ పోరాటానికి సిద్ధం అని మద్దతు పలికారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం అయ్యేవరకు పోరాటం చేస్తామని ఆర్థిక సామాజిక విద్యా వైద్యం అన్నింట బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని ఈ ఉద్యమంలో భాగస్వాములై మీరందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన పోరాటంలో తెలంగాణ సాధించినను సామాజిక న్యాయం ఇంతవరకు లేదు. నిరుపేదలు పేదలుగానే ఉన్నారు అగ్రవర్ణాల వాళ్లే ఏలుచున్నారు కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ఇవ్వలేదు అందుకని న్యాయపోరాటం తప్పదు ప్రతి ఒక్కరు కూడా ఈ బిసి ఉద్యమం న్యాయం కోసం పోరాటంలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది విద్య ఉద్యోగం ఉపాధి వైద్యం అన్నింట న్యాయం జరిగే వరకూ పోరాడుదామని తెలుపడం జరిగింది. బీసీలకు బడ్జెట్లో మేమెంతో మాకంతబడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం త్వరగా విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సంగారెడ్డి బీ.సీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఓ.నర్సింహులు, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి, రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పెద్దలు వెంకటేశ్వర్లు, జిన్నారం మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, బహుజన జే.ఏ.సీ వైస్ చైర్మన్ నర్సింగ్ రావు మిగతా ముఖ్యులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ కార్యవర్గంలో కొంతమంది ముఖ్యమైన వారిని చేర్చుకొని పాత పది జిల్లాల్లో బీసీ ఐక్యవేదిక కార్యవర్గాలు ఏర్పాటు చేసి పోరాటం చేద్దామని సామాజిక ఆర్థిక మరియు అన్ని రంగాల్లో బీసీలు అభివృద్ధి చెందే విధంగా ఉద్యమిద్దామని పిలుపునివ్వడం జరిగింది. కార్యవర్గ సమావేశంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు సంగారెడ్డి జిల్లా బిసి అధ్యక్షులు నర్సింలు యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ యువజన సంఘం అధ్యక్షులు కుమార్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బహుజన చేసి వైస్ చైర్మన్ నర్సింగ్ రావు నాన్నకు రామ్ గూడ సురేష్ కుమార్, జిన్నారం నర్సింగ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు మున్నూరు కాపు సంఘం సందీప్ మనోజ్ ముదిరాజ్ మల్లేష్ ముదిరాజ్, శేరిలింగంపల్లినాయి బ్రాహ్మణ అధ్యక్షులు సంఘం తెలుగు యువత తదితరులు పాల్గొని నర్సింగరావు పాటతో మరియు వందన సమర్పణతో కార్యవర్గ సమావేశం ముగిసింది.

## సమగ్ర అభివృద్ధితోనే గుర్తింపు : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంత్ హిల్స్, జిల్లెలగూడ డివిజన్‌లలో సుమారు 1.75 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీలు మరియు నివాస ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందితేనే ఆ ప్రాంతానికి మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు నియోజకవర్గాల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించబడేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతేకాకుండా, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలనీల్లో ఎలాంటి ముంపు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో పరిశీలించి, చెత్తాచెదారం, పూడిక మరియు వ్యర్థాలను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టంగా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అనిల్ యాదవ్, సిద్దాల చిన్న బీరప్ప, లక్ష్మణ్ ముదిరాజ్, సిద్దాల అంజయ్య, మదారి రమేష్, విజయ్, గోపి యాదవ్, ప్రవీణ్ రెడ్డి, సునీత బాలరాజ్, లలిత జగన్, పంతంగి మాధవి, సుర్విలత, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నీలం మధు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 07:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇస్నాపూర్ పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న నూతన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండ, వానల కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన ఆయన, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతోనే షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్, పెద్దమ్మ తల్లికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం భూమిపూజ చేసి షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇస్నాపూర్ పెద్దమ్మ దేవాలయానికి ప్రతి వారం వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతోనే ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు చెప్పారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి సొంత ఖర్చులతో షెడ్డు నిర్మాణానికి ముందుకొచ్చిన నీలం మధును ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశ్వరి మణికంఠ, కౌన్సిలర్లు మన్నె రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

## గుర్తొచ్చిన బాల్య జ్ఞాపకాలు..కలిసిన పాత మిత్రులు..!!



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్‌లోని జెడ్పిహెచ్ఎస్ మహాదేవపూర్ 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాదేవపూర్‌లోని ఈ పాఠశాల ఎన్నో సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల రోజుల అనుభవాలు, ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని సంకల్పించారు. అలాగే విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాలను చేపట్టాలని అభిప్రాయపడ్డారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి గ్రూప్ ఫోటోలు దిగుతూ పాత స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న ప్రతి ఒక్కరికీ చిరస్మరణీయంగా నిలిచింది.